## క్లుప్తంగా

### బిల్లుల రశీదు తీసుకోవాలి



వెంకటాపురం(కె): రైతులు ఎరువులు పురుగు మందుల షాపుల్లో కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా బిల్లుల రశీదును తీసుకొని జాగ్రత్తగా ఉంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముంజా మహేష్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎరువులు, పురుగు మందుల షాపులను ఆయన తనిఖీ చేశారు. షాపుల్లోని స్టాక్ రిజిస్టర్‌ను, బిల్లుల బుక్కులను పరిశీలించారు. అనంతరం నాణ్యత ప్రమాణాల కోసం పురుగు మందుల షాపుల్లోని మూడు రకాల పురుగు మందుల నమూనాలను సేకరించి పరీక్ష కేంద్రాలకు పంపించారు.

### ఎస్‌టీయూ సభ్యత్వాల నమోదు



వెంకటాపురం(ఎం): మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్‌టీయూ కృషి చేస్తుందని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్‌కుమార్, ఏళ్ల మధుసూదన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జవహర్‌నగర్ మోడల్‌స్కూల్‌లో ఎస్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయు నాయకులు శ్రీనివాస్, హమీద్, సుధారాణి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



వాజేడు: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పలువురు అధికారులు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మొరుమూరు, నాగారం గ్రామ పంచాయతీల్లో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో మొక్కలను పెంచడం వ్యర్థాలను తొలగించడంపై నినాదాలను చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్లాస్టిక్‌ను తొలగించాలని నినదించారు. ఈ సందర్భంగా పలు చోట్ల మొక్కలను నాటారు.

### కార్మికులకు వైద్యపరీక్షలు



వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులకు మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పవన్, ఆశీష్, వినయ్, సోహేల్, సిబ్బంది జ్యోతి, యాకలక్ష్మి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

**అప్రమత్తతోనే ఆరోగ్యం**

కన్నాయిగూడెం: అప్రమత్తతోనే ఆరోగ్యంగా ఉంటామని వైద్యులు అభినవ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాజన్నపేట, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రంజిత, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



ఏటూరునాగారం: జెండాను ఎగురవేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతకుమారి



వెంకటాపురం(ఎం): జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ లక్ష్మీరాజయ్య



ఎస్ఎస్ తాడ్వాయి: జెండాకు వందనం చేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): మండలంలో ప్రజాపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాయలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ ముత్తమ్మ, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీఈ ఆకిటి స్వామి రెడ్డి, జాతీయ జెండాలను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు సైయ్యద్ హుస్సేన్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కారాయలంలో ఎంపీడీఓ సమనవాణి, పీహెచ్‌సీలో వైద్యాధికారి అడెపు చిరంజీవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిలు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్‌లు జాతీయ జెండా ఎగురవేశారు.

గోవిందరావుపేట: ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీఓ జవహర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సృజన్ కుమార్, సూపరింటెండెంట్ సాయి దుర్గ లక్ష్మి, ఇన్‌చార్జ్ ఎంపీఓ శరత్ బాబు, ఏపీఓ ప్రసూన పాల్గొన్నారు.

వాజేడు: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీడీఓ విజయ, వైద్యాధికారి మహేందర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, వాజేడు, పేరూరు ఎస్సైలు హరీష్, కృష్ణ ప్రసాద్ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ఆవరణలో జాతీయ జెండాను ఐటీడీఏ స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్ వసంతకుమారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఎస్ఓ రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, జీసీసీ మేనేజర్ దేవ్వ, డీటీ అనిల్, పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ శివప్రసాద్, అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వాగ్యా, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత, ఎస్‌హెచ్‌ఎం మేనేజర్ మహేందర్ పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రమాదేవి జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజొద్దీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

కన్నాయిగూడెం: మండల కేంద్రంలోని తహసీల్దార్ సలీమ్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గణేష్, ఎంపీడీఓ అనిత, మండల ప్రత్యేక అధికారి ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీఓ వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



వాజేడు: ఎంఈఓ కార్యాలయంలో..



గోవిందరావుపేట: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ జవహర్‌రెడ్డి



కన్నాయిగూడెం: తహసీల్దార్ కార్యాలయంలో..

### సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి



సంతాప సభలో మాట్లాడుతున్న దావూద్

ఏటూరునాగారం: సీపీఎం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహా నాయకుడు సీతారాం ఏచూరి ఆశయాలను కట్టుబడి ఉండాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దావూద్ తెలిపారు. మంగళవారం మండలంలోని చిన్నబోయినపల్లిలో పార్టీ నాయకుడు యాకూబ్ అధ్యక్షతన ఏచూరి సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం దావుద్ మాట్లాడుతూ.. 2018 నుంచి నేటి వరకు మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన మేధావి ఏచూరి అని తెలిపారు. ఆయన చేసిన పోరాటాలని గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాడ యాదిరెడ్డి, ఎస్‌కే అల్లా, నాయిని కృష్ణ, జమాల్, కాసీం, మీరాసాబ్ పాల్గొన్నారు.

### పోషకాహారంపై అవగాహన

కాటారం(మహాముత్తారం): పోషణ మాసంలో భాగంగా మహాముత్తారం మండలంలోని గొల్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహారంపై గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవగాహన కల్పించారు. పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలు తయారు చేసి ప్రదర్శించి ప్రతిజ్ఞ చేశారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పుదినసుల్లో అనేక పోషకాలు ఉంటాయని గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు వాటిని తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు హ్యాండ్‌వాష్ ప్రాముఖ్యత గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరిత, ఆయా, బాలింతలు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకోవాలి



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాగజ్యోతి

ఏటూరునాగారం: తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకోవాలని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆమె పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర పరిపాలన భవనమైన సచివాలయం ముందు సచివాలయ నిర్మాత కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయినా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టాపన చేయాలని నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఆ స్థలాన్ని దేశ స్వతంత్ర పోరాటంలో గాని ఈ రాష్ట్ర ఏర్పాటు సందర్భంలో గానీ సంబంధం లేనటువంటి అయినటువంటి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం రేవంత్ రెడ్డి దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్, అంతటి విజయ నాగరాజు, సుబ్బుల సమ్మయ్య, ఖాజాపాషా, సప్పిడి రాంనర్సయ్య, ధన్నపునేని కిరణ్, మాదరి రామయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడీ లక్ష్మీనారాయణ, బోజారావు, కాళ్ల రామకృష్ణ, శేఖర్, బట్టు రమేశ్ పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన వేడుకలు



ఎస్ఎస్‌తాడ్వాయి: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



గోవిందరావుపేట: పస్రాలో..

గోవిందరావుపేట: మండలంలోని పస్రాలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ మార్క సతీష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు దేవేందర్ మాట్లాడుతూ.. భారత దేశానికి బ్రిటిష్ వలసవాదుల నుంచి స్వాతంత్ర్యం వచ్చి సంబరాలు జరుపుకుంటున్న సమయంలో రజాకార్ల చేతిలో తెలంగాణ ప్రజలు అంతా చిత్రహింసలకు గురయ్యారని అన్నారు. భారతదేశంలో అంతర్భాగం తెలంగాణ భౌగోళిక సరిహద్దులను పాకిస్తాన్‌లో కలపాలని ప్రయత్నం చేశారని తెలిపారు. చివరికి సర్దార్ వల్లభాయ్ నేతృత్వంలో మిలట్రీని తీసుకువచ్చిన తర్వాత ప్రాణభయంతో తెలంగాణ ప్రాంతానికి విమోచనం కలిగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, చందా జ్యోతి, నామవరపు విజయలక్ష్మీ, మేరుగు సత్యనారయణ, సంపోత్ రాజ్ నాయక్, కర్ర సాంబశివ రెడ్డి, కుమ్మరి కుంట్ల సదానందం, ఏదునూరి రమేష్, జాడి వెంకట్, పసుల బాబురావు, భూక్య సునీల్, యార్లగడ్డ నాగేశ్వరరావు, అమ్మ లింగయ్య, సంబాది చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించి జాతీయ జెండా ఆవిష్కరించారు.జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల రాంబాబు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హన్మంతరెడ్డి, మండల సభ్యత్వ నమోదు ప్రముఖ్ ద్యాగల సలేందర్, యువజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి ఓమ్రమ పాల్గొన్నారు.

# ల్యాప్‌టాప్‌లు, చెక్కుల పంపిణీ



ఏటూరునాగారం: టీఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మంత్రి సీతక్క



ములుగు: మంత్రి సీతక్కకు చెక్కు అందజేస్తున్న విద్యార్థులు

ఏటూరునాగారం: ఎంబీబీఎస్, ఐఐటీల్లో సీట్లు పొందిన గిరిజన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క మంగళవారం జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ద్వారా అందజేశారు. మంగపేట మండలం నడిమిగూడెం గ్రామానికి చెందిన దుబ్బ స్రవంతి, చౌలం మౌనిక, ఖానాపూర్ మండలం మంగళవారిపేట్ గ్రామం భూక్య సేవికకు అందజేశారు. అలాగే గిరిజనులకు టీఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం చేశారు. ఖానాపూర్ మండలం అశోక్‌నగర్‌కు చెందిన జోగ దేవేందర్, మంగపేట మండలం వాడగూడేనికి చెందిన తుర్సా నాగ సాంబయ్య, మంగపేట మండలం చుంచుపల్లికి చెందిన జిగట శ్రీను, ఖానాపురం మండలం మంగళవారిపేటకు చెందిన భూక్య సేవికలకు రూ.25వేల చొప్పున ఒక్కొక్కరికి చెక్కులను అందజేశారు. తాడ్వాయి మండలం కన్నెపల్లికి చెందిన గొంది రత్నమ్మకు రూ.15వేలు, ఏటూరునాగారం మండలానికి చెందిన తాటి సాంబలక్ష్మి రూ. పదివేలు, మంగపేట మండలం చుంచుపల్లికి చెందిన కోరం కృష్ణకు రూ.10వేల విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ సూపరింటెండెంట్ శబరీష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ సంపత్ రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి సత్యపాల్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ వసంత కుమారి, గణాంక అధికారి ఐటీడీఏ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**వరద బాధితులకు చేయూత**

ములుగు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన ఆయా కుటుంబాలకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) తమవంతు సాయం అందించింది. ఈ మేరకు డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రైవేట్ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పోషాల వీరమల్లు అధ్యక్షతన నిర్వహించగా మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. 23 పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా వరద బాధితుల కోసం విద్యార్థులు సేకరించిన రూ.4లక్షల 50వేల విరాళ చెక్కును ట్రస్మా ఆధ్వర్యంలో మంత్రి సీతక్క, పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్‌లకు చెక్కు రూపంలో అందించారు. జిల్లా సెక్రటరీ శ్రీనివాసరావు, కోశాధికారి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, కార్యదర్శి రమేశ్‌రావు, సలహాదారుడు కందాల రమేశ్, రవికిరణ్, మోహన్‌రావు, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### సేఫ్టీ మోకులతో ప్రమాదాల నివారణ



సేఫ్టీ మోకులపై శిక్షణ ఇస్తున్న అధికారులు

వెంకటాపురం(ఎం): సేఫ్టీ మోకులతో గీతా కార్మికులకు జరుగుతున్న ప్రమాదాలను నివారించవచ్చని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవిందర్‌రెడ్డి, ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తాటివనంలో మూడు మండలాలకు చెందిన 40మంది గీతా కార్మికులకు సేఫ్టీ మోకుల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ సెఫ్టీ మోకులు అందించడం జరుగుతుందన్నారు. ఎక్సైజ్ ఎస్సై లింగాగౌడ్, కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, సంఘ నాయకులు కోటగిరి సురేందర్, మండ రాజు, పులి రమేశ్, రాజసమ్మయ్య, భిక్షపతి, మహేందర్, శ్రీనివాస్, రాజమౌళి, రవీందర్ పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు



ఎస్ఎస్ తాడ్వాయి: బ్రెడ్ పంపిణీ చేస్తున్న నాయకులు



ములుగు రూరల్‌లో..



గోవిందరావుపేట: పస్రాలో..

జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశ ఖ్యాతిని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలపడానికి నిరంతరం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి మోదీ అని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం: కేక్ కట్ చేస్తున్న నాయకులు



వెంకటాపురం(ఎం)లో..

# కమ్యూనిస్టులు సాయుధ పోరాట వారసులు





ములుగు రూరల్: బైక్‌ర్యాలీ ప్రారంభిస్తున్న రవీందర్

వాజేడు: తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే నని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ అన్నారు. మండల కేంద్రంలో సీనియర్ నాయకుడు ఆచంటి ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తోట మల్లికార్జున్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం మూలంగానే నేడు విమోచన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, ఖాజావలి, సత్యనారాయణ రాజు, చంటి బాబురాజు, శివాజీ, చిరంజీవి, నరేష్, రాంబాబు, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, అంజిబాబు, సంతోష్, లక్ష్మణ్, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

**సాయుధ పోరాటంతోనే విముక్తి**

ములుగు రూరల్: సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేసిన పోరాటంతోనే తెలంగాణకు విముక్తి కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ అమ్జద్‌పాషా, ముత్యాల రాజు, బండి నర్సయ్య, సారయ్య, ఇంజం కొమురయ్య, అయిలయ్య, నటరాజ్, కుమార్, సమ్మయ్య, మల్లయ్య, పైడయ్య, రమేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



వాజేడు: జెండా ఎగురవేస్తున్న ప్రసాద్

### ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న రవికుమార్

వెంకటాపురం(కె): మండల కేంద్రానికి చెందిన ఎర్రం రాంబాబుకు కొంత కాలంగా నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వైద్య ఖర్చులకు మంగళవారం మహాత్మ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షుడు చిడెం రవి కుమార్ రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరి రఘురామ్, బొల్లే సునీల్, బట్ట రాజేష్, కొప్పుల వినోద్ తదితరులు ఉన్నారు.